జిల్లాలో బీఆర్ఎస్ తన క్యాడర్‌తో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ గెలిపించాలని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లాలో ఈ పార్టీలోని కీలక నాయకులంతా కూడా కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కూడా ఉన్న క్యాడర్‌ను కాపాడుకుంటున్నారు. ఇన్నాళ్లు తమ పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలను ఫోన్లు చేసి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. ప్రధాన నాయకులంతా కూడా ఉదయం పల్లెబాట పట్టి రాత్రికి కాగజ్‌నగర్‌కు చేరుకుంటున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ కీలక అంశాలైన ఆరుగ్యారంటీలతో ముందుకు వెళ్లుతూ ఆ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలింపించాలని కోరుతు న్నారు. కార్నర్ మీటింగ్‌లను నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటూ ముందడుగు వేస్తున్నారు. బీజేపీ బలంగా ఉన్న ఈ ప్రాంతాల్లో ఒక్క ఓటు పోనీయకుండా బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఈ సారి 400 పార్ పక్కా అంటూ ప్రధాన ఎజెండాతో ప్రజల్లో దూసుకు పోతున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ఆయా మండలాల్లో కార్నర్ సమావేశాలు పెట్టి ఓటింగ్ పెంచేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. తాము రిజర్వేషన్లను తొలగించమంటూ పేర్కొంటూ కాంగ్రెస్‌కు కౌంటర్ ఇస్తూ మోదీ చేసిన అభివృద్ధిని చూసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరుతున్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

గురువారం 09 మే 2024 పేజీలు 8


# లోక్‌సభ పోరు..
# ప్రచార హోరు




## అగ్రనేతలతో బహిరంగ సభలు

- ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- అన్ని పార్టీలకు అగ్నిపరీక్షగా జిల్లా ఓటర్లు

నిజామాబాద్, మే 8: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తుండటంతో ప్రధానపార్టీలు ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నాయి. ఆదిలాబాద్ లోక్‌సభ స్థానంలో ఆయా అసెంబ్లీ నియోజవర్గాల నుంచి ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రధాన పార్టీల నాయకులు దృష్టి సారిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రభావం చూపే సామాజికవర్గాలను కూడగట్టుకునేందుకు అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు.

# పోలింగ్ ప్రక్రియ సజావుగా
# జరిగేలా కృషి చేయాలి

**సెక్టోరల్ అధికారుల శిక్షణ తరగతుల్లో అబ్జర్వర్, కలెక్టర్**

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 08:
ఈ నెల 13న కొనసాగనున్న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సెక్టోరల్ అధికారులు కృషి చేయాలని నిజామాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ఎన్నికల సెక్టోరల్ అధికారులకు మలి విడత శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. శిక్షణ తరగతులకు ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ విచ్చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సెక్టోరల్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, పరిశీలించాల్సిన విషయాలపై అంశాల వారీగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.

2 లో..




# ఘనంగా మాలల ఆత్మీయ సమ్మేళనం

2 లో..



# ఘనంగా మాలల ఆత్మీయ సమ్మేళనం



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 08:** నిజామాబాద్ జిల్లాలోని లహరి ఇంటర్నేషనల్ హోటల్లో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ముఖ్య మాల,మాల అనుబంధ కులాల నాయకులతో మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ గౌడ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హమ్దాన్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశవేణు, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గంట సదానందం గార్లు హాజరై ప్రసంగించారు. మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్సీ, శ్రీ బొమ్మ మహేష్ గౌడ్ మాట్లాడుతూ మాలలు నాటినుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీకి సాంప్రదాయ ఓటు బ్యాంకుగఉన్నారని, మాల సామాజిక వర్గాన్ని రాజకీయంగా సామాజికంగా సాంస్కృతికంగా అభివృద్ధి పరిచింది కాంగ్రెస్ పార్టీ అన్నారు, దళితుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ గతంలో భూములు పంపిణీ చేసిందని, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందించి దళితులను అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిందని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పించి దళితుల ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిందని పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ దళితోద్ధరణకు కాంగ్రెస్ పార్టీ నాటి నుండి నేటి వరకు అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని తెలియజేశారు, మాలలను రాజకీయంగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో మరియు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అనేక స్థానాలను కేటాయించి మాలల ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ పెంచిందన్నారు, దళితులకు రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ హేళన చేస్తూ మాట్లాడిన తీరు యావత్తు దళిత సమాజాన్ని కలవర పెట్టిందని పార్లమెంట్ చేసిన చట్టాన్ని గౌరవించని బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ కు దళితుల ఓటును అడిగే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు, గత పదేళ్ల బిజెపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భారత రాజ్యాంగం మారుస్తామని రిజర్వేషన్లు తీసివేస్తామని భారత లౌకిక స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న బిజెపికి ఈ ఎన్నికల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య లు మాట్లాడుతూ మాలలకు సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా,సాంస్కృతికంగా జరిగిన అన్యాయంపై మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి మాల సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గారికి ఈ ఎన్నికల్లో తమ మద్దతును తెలియజేసి జీవన్ రెడ్డి గారి గెలుపులో భాగస్వామ్యం కావాలన్నారు, మాల సామాజిక వర్గానికి రేపు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో మాలలకు తమ నాణ్యమైన వాటాను కల్పించి, మాలల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అబ్బి ప్రగతి కుమార్, బంగారు సాయిలు, నాంది వినయ్ కుమార్, బత్తుల కిష్టయ్య, మూగ ప్రభాకర్, శెట్టిపల్లి నారాయణ,తదితరులు పాల్గొన్నారు

# పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలి

## సెక్టోరల్ అధికారుల శిక్షణ తరగతుల్లో అబ్జర్వర్, కలెక్టర్

పోలింగ్ ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని హితవు పలికారు. ఇదివరకు కూడా ఇవే బాధ్యతలను నిర్వర్తించాం కదా అనే భావనతో విధులను ఎంతమాత్రం తేలికగా తీసుకోకూడదని, ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జాగ్రత్తలు సూచించారు. ఎవరైనా విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శిస్తూ నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా ఈ.వీ.ఎంల విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, పక్కాగా నిబంధనలు పాటించాలని అన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందే ఉదయం ఆరు గంటలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని, పోలింగ్ బృందంలోని అధికారులు, సిబ్బంది అందరూ హాజరయ్యారా లేదా అన్నది చూసుకోవాలని, పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రిని సక్రమంగానే అందించారా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. అదనపు పోలింగ్ సామాగ్రిని తమ వద్ద అందుబాటులో ఉండేలా సెక్టోరల్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందించిన బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవడం, చెక్ చేయడం వంటివి చేయకూడదని అన్నారు. పోలింగ్ రోజున ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ ప్రారంభం అయ్యేలా చూడాలని, ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి మాక్ పోల్ జరిపించాలని సూచించారు. మాక్ పోల్, పోలింగ్ ప్రక్రియల సందర్భంగా ఎక్కడైనా ఈవీఎంలలో సాంకేతిక సమస్య తలెత్తితే, సెక్టోరల్ అధికారులు వెంటనే స్పందించి తమ వద్ద రిజర్వ్ లో ఉంచిన యూనిట్లను సమకూర్చాలని సూచించారు. యూనిట్లు మార్చడానికి ముందు ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందాన్ని సంప్రదించి వారికి సమస్యను వివరించాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని వెంటదివెంట ఎన్ కోర్ యాప్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. 17-సి డాక్యుమెంట్, పీ.ఓ డైరీ, విజిట్ షీట్, మాక్ పోల్ సర్టిఫికేట్, 17 కాలమ్ ప్రొఫార్మా వంటివి తప్పులు లేకుండా సక్రమంగా పూరించేలా పరిశీలన జరపాలన్నారు. పోలింగ్ ముగిసిన మీదట ఈవీఎంలను జాగ్రత్తగా రిసెప్షన్ సెంటర్లకు చేర్చాలని, వాటిని సరిచూసుకుని స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచే వరకు సెక్టోరల్ అధికారులు అక్కడే అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు. సెక్టోరల్ ఆఫీసర్లు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందుగానే క్షేత్రస్థాయిలో సందర్శించి, మౌలిక వసతులను పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పీ.ఎస్ లో టెంట్లు సరిపడా వేశారా లేదా అన్నది గమనించాలని, ఓటర్లు క్యూలో నిల్చునే ప్రాంతమంతా కవర్ అయ్యేలా టెంట్ ఉండాలన్నారు. అదేవిధంగా తాగునీరు, టాయిలెట్, విద్యుత్ వసతి, ఫ్యాన్లు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హితవు పలికారు. పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన టేబుళ్లు, కుర్చీలు, ఇతర ఫర్నీచర్ సమకూర్చుకున్నారా అన్నది పరిశీలించాలని, ర్యాంపు సరిగా ఉండేలా, వీల్ చైర్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రంతో పాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయా అన్నది గమనించాలని, ఏవైనా లోటుపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సాకేత్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టులు, నిఘా బృందాల పనితీరును పరిశీలించిన అబ్జర్వర్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 08:** ఎన్నికలలో ప్రలోభాలను నిలువరించేందుకు వీలుగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు డీ.ఎం. నెమ్జీ విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను సందర్శించడంతో పాటు నిఘా బృందాల (ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి టీం) పనితీరును క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలిస్తున్నారు. పోలింగ్ కు సమయం సమీపించడంతో తనిఖీలను మరింత ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే బుధవారం మాధవనగర్ లో కొనసాగుతున్న చెక్ పోస్టు తనిఖీ చేశారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఎంత మొత్తంలో అక్రమ నగదు, వస్తువులు, మద్యం నిల్వలు స్వాధీనం చేసుకున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీల వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న నిఘా బృందాల పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా సాధారణ సమయాలకంటే ప్రస్తుతం పెద్ద మొత్తంలో మద్యం రవాణా జరిగే అవకాశాలు ఉన్నందున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. అబ్జర్వర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య తదితరులు ఉన్నారు.

## వీ.ఎఫ్.సి సెంటర్లలో ఈ నెల 10 వరకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

### సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 08:** ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల (వీ.ఎఫ్.సి) ద్వారా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈ నెల 10 వ తేదీ వరకు గడువును పొడిగించిందని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. వాస్తవానికి బుధవారం ( ఈ నెల 8 ) నాటితో గడువు ముగియగా, ఈ.సీ మరో రెండు రోజుల పాటు గడువు పొడిగించిందని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కాగా, నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో సహాయ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఈ నెల 07 వ తేదీ (మంగళవారం సాయంత్రం) వరకు 5548 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. వీరిలో 4014 మంది నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఓటర్లు కాగా, మిగితా వారు రాష్ట్రంలోని ఇతర 16 పార్లమెంటు సెగ్మెంట్లకు చెందిన ఓటర్లు ఉన్నారని వివరించారు. అదేవిధంగా, నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో 1758 మంది 85 సంవత్సరాలకు పైబడిన సీనియర్ సిటిజన్లు, దివ్యంగులు ఓట్ ఫ్రమ్ హోమ్ లో భాగంగా ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా దరఖాస్తులు చేసుకుని అర్హులుగా నిర్ధారించబడగా, ప్రత్యేక ఓటింగ్ బృందాలు వారి ఇళ్లకు వెళ్లి గోప్యతను పాటిస్తూ మంగళవారం సాయంత్రం నాటికి 1696 మంది ఓటర్ల ఓటును సేకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# కోటగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం జోరు



కోటగిరి, మే 8, ప్రజాజ్యోతి

కోటగిరి మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు 37వ బూతులు కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు మల్లు గురించి వివరిస్తూ నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన అమలు చేయలేకపోతున్నారన్నారు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన బూత్ కన్వీనర్ డాక్టర్ సాయిలు అన్నారు కెసిఆర్ హయాంలో ఎకరానికి 10000 రైతుబంధు రైతుల మనవి ఇస్తే రైతు బీమా ద్వారా ఐదు లక్షలు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఆసరా పెన్షన్లు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు డబుల్ బెడ్రూంలో ఇల్లు కెసిఆర్ కిట్టు మరియు న్యూట్రిషన్ కిట్టు కంటి వెలుగు ముస్లింల కు రంజాన్ తోఫా క్రిస్టియన్లకు గిఫ్ట్ ప్యాకేజీ పేద పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం సదుపాయం మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మీరు గిరిజనులకు పోరు భూముల పట్టాలు ఈ పథకాలాన్ని కెసిఆర్ ప్రభుత్వం లో అమలు చేశారని ఆయన అన్నారు 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళలకు 2500 ఆసరా పెన్షన్ నెలకు 2000 నుంచి 4000 కంపో వికలాంగులకు నెలకు 4000 నుంచి 6 వేల పెంచుట 18 సంవత్సరాల పైబడిన చదువుకునే యువకులకు స్కూటీ కంపెనీ ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షల స్థలం తో సహా మైనార్టీ బడ్జెట్ 2000 కోట్ల నుంచి 4000 కోట్ల పెంపు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి నాలుగు నెలలు దాటుతున్న ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం లేదని వారన్నారు జహీరాబాద్ అభ్యర్థి టిఆర్ఎస్

## జహీరాబాద్ పార్లమెంటు అభ్యర్థిని సురేష్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించండి

కోటగిరి ,పోతంగల్ ,మే 8, ప్రజా జ్యోతి




రైతులకు ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ. ప్రతి ఆడపడుచు మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు రైతులకు వరి పంటపై 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జహీరా బాద్ పార్లమెంటరీ అభ్యర్థి సురేష్ షట్కార్ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా పోతంగల్ మండల కేంద్రంలో నన్ను గెలిపించి ఆదరించండి రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపు చేస్తానని మంగళవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో ఆయన అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆడపడుచుకి ప్రతి సంవత్సరం లక్ష రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు నిరుద్యోగ యువతీ యువకులకు నిరుద్యోగ భృతి కింద వారికి లక్ష రూపాయలు చెల్లించడం జరుగుతుంది అన్నారు కౌలు రైతుల కూడా 15 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు నేను ఎంపీ హయాంలో ఉన్నప్పుడు బోధన్ నుంచి బీదర్ వరకు రైలు మార్గానికి ప్రతిపాదనలు చేశానన్నారు రైలు మార్గం ఏర్పడితే ఇండస్ట్రీస్ మార్కెట్ పెరుగుతుందని నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందని ఆయన వివరించారు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగు గ్యారంటీలు పూర్తి చేసిన ఘనత స్వల్ప కాలంలోనే దక్కిందన్నారు ఎన్నికల కోడ్ అయిపోయిన తర్వాత హామీ ఇచ్చినా అని ప్రజలకు నెరవేరుస్తామని భరోసాన్ని కల్పించారు.

# కోటగిరిలో ఉపాధి హామీ పనుల వద్ద బిజెపి విస్తృత ప్రచారం

### బాన్సువాడ బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ

**కోటగిరి, మే 8, ప్రజాజ్యోతి**

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి బాన్సువాడ బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండల లక్ష్మీనారాయణ ప్రచారం నిర్వహించారు. గత పది ఏళ్లలో కేంద్రంలోని బిజెపి సర్కారు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి పార్టీ చేపట్టబోయే పనులకు సంబంధించిన మేనిఫెస్టోను ఉపాధి కూలీలకు వివరించారు. ఉపాధి కూలీల వద్దకు బిజెపి నాయకులు మోడీ మాస్కులు ధరించి వెళ్లడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశం కోసం మోడీ మోడీ కోసం మనం అనే నినాదంతో బిజెపి నాయకులు మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం మండల బిజెపి పార్టీ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన కొందరు యువకులు బిజెపి పార్టీలో చేరారు. బిజెపి పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... 60 ఏళ్ల కాంగ్రెస్ పలనా కాకుండ గత పది ఏళ్లలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం భారతదేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారని భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలిపారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇతర దేశాలకు భయపడుతూ భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో కనీస గుర్తింపు తీసుకు రావడంలో విఫలమయ్యారని మండి పడ్డారు. మోడీ వచ్చాక గత పది సంవత్సరాలుగా భారతదేశం ఎదురులేని శక్తిగా ఎదుగుతుందని ప్రపంచ దేశాలు ప్రస్తుతం భారతదేశాన్ని చూసి మోడీ లాంటి పవర్ ఫుల్ నాయకుడు తమకుంటే బాగుంటుందని అనుకుంటున్నారన్నారు. కరోనా కష్ట సమయంలో



140 కోట్ల జనాభా ఉన్న భారతదేశానికి మోడీ ప్రభుత్వం ఉచితంగా కరోనా టీకాలు ఇవ్వడం కాకుండా ఇతర దేశాలకు సైతం టీకాలు సరఫరా చేసి అండగా నిలిచిందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం అనుసరించిన పాలన విధానాలు మోడీని యూనివర్సల్ లీడర్ గా మీరు తెచ్చాయని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం దేశంలో మోడీ మానియా నడుస్తుందని మరోమారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఈసారి నాలుగు వందలకు పైగా ఎంపీలు గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మరోసారి బీబీ పాటిల్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలకు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు శ్యామల కులకర్ణి ,బిజెపి బాన్సువాడ నియోజకవర్గం కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ ,కో కన్వీనర్ గాండ్ల శ్రీనివాస్, కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏముల నవీన్, సీనియర్ బిజెపి నాయకులు పుల్లెల మోహన్ రావు, మామిడి శ్రీనివాస్, హౌగిరి రావు దేశాయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు దవులయ్య, గోగినేని శ్రీనివాస్,భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

### సిరికొండ మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు

# భూషణ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిక



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 08:

మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు భూషణ్ రెడ్డి అసెంబ్లీ ఎలక్షన్లో భూపతి రెడ్డికి ప్రధాన అనుచరుడుగా ఉంటూ.. ఓటు బ్యాంకును ప్రభావితం చేసిన వ్యక్తి అసెంబ్లీ ఎలక్షన్లో గెలవడానికి మండల్ లో తన సొంత డబ్బులు ఖర్చు చేసుకొని భూపతిరెడ్డిని గెలిపిస్తే.. సరైన స్థానం లేదని ఆయన పేర్కొన్నారు. మారుతున్న రాజకీయ సమీకరణాల వల్ల కాంగ్రెస్ పార్టీ 6 గారంటీ హామీలు అబద్దాలని తెలిసి.. అమలు చేసే అవకాశం లేనందున మరియు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకుల ధోరణి నచ్చక పార్టీ కోసం పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో చోటు లేదని తెలుసుకొని అతను నిశ్చయించుకొని మాజీ ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎంపీ అభ్యర్థి శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ గారు, మరియు జిల్లా యువ నాయకులు ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ గార్లు భూషణ్ రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారురానున్న ఎంపీ ఎలక్షన్లో గ్రామస్థాయిలో, మరియు మండల స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్ గారి నాయకత్వాన్ని, మరియు కాంగ్రెస్, బిజెపి ప్రతిపక్ష నాయకులు అవలంబిస్తున్న తీరును అబద్ధపు మాటలను, గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని మండల నాయకులకు బాజిరెడ్డి గోవర్ధన్ గారు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు తమ బుజస్తంభాలపై వేసుకొని పార్టీ గెలుపు కోసం పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ గారు, ఎంపీపీ సంగీత రాజేందర్ గారు, మండల అధ్యక్షులు శ్రీనివాస్ గారు, వైస్ ఎంపీపీ తోట రాజన్న,పాప గంగారెడ్డి, మహిపాల్ రెడ్డి, మండల నాయకులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# బీజెపి పార్టీలో చేరికలు

**రుద్రూర్, మే 8 (ప్రజా జ్యోతి) :**

బాన్సువాడ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నుండి బైండ్ల బాలరాజు, రుద్రూర్ మండల కాంగ్రెస్ కార్యదర్శి గాండ్ల సాయిలు బీజేపీ పార్టీలో చేరారు. ఈ దేశంలో మోదీజీ చేస్తున్న అభివృద్ధి, ఎన్నో ఏండ్ల



నుండి పెండింగ్ లో వున్న రామమందిర్ ను ప్రాణప్రతిష్టకు ఆకర్షతులై నరేంద్ర మోదీజీ నాయకత్వం బలపరచాలని కోరారు. బీజెపి పార్టీలో చేరిన వారికి యేండల లక్ష్మి నారాయణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ తోట శంకర్ పటేల్, కటికే రామ్ రాజు తదితరులు పాల్గొన్నారు.